రోడ్డు విస్తరణ పనులను సకాలంలో పూర్తిచేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

కంఠేశ్వర్, ఫిబ్రవరి 9 : ఎల్లారెడ్డి-రుద్రూర్ రోడ్డుకు సంబంధించి అధికారులు సమన్వయంతో పనిచేసి, సకాలంలో పనులు పూర్తిచేయాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు సూచించారు. కలెక్టరేట్‌లో ఎన్‌హెచ్-765డీ పరిధిలోని ఎల్లారెడ్డి-రుద్రూర్ సెక్షన్‌లో రోడ్డు వెడల్పు పనులపై సంబంధిత అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. రెండు లేన్ల రోడ్డ విస్తరణ పనుల కోసం వర్ని వద్ద 9.4638 హెక్టార్ల అటవీ భూమిని మళ్లించాల్సి ఉందని తెలిపారు. ఈ మేరకు రోడ్డు విస్తరణ పనుల కోసం భూమిని సేకరించడంలో సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ యాదిరెడ్డి, జిల్లా అటవీశాఖ అధికారి వికాస్‌మీనా, ఎకో -టూరిజం ఈడీ రంజిత్‌నాయక్, జిల్లా గిరిజన సంక్షేమాధికారి నాగోరావు, ఈ -సెక్షన్ సూపరింటెండెంట్ వేణు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

బీఎడ్ పరీక్షల నోటిఫికేషన్ విడుదల

డిచ్‌పల్లి, ఫిబ్రవరి 9 : టీయూ పరిధిలోని బీఎడ్ సెకండియర్ మూడో సెమిస్టర్ పరీక్షలకు ఫీజు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారిణి అరుణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్సిటీ పరిధిలోని అర్హులైన విద్యార్థులు ఈనెల 19 వరకు అపరాధ రుసుము లేకుండా ఫీజు చెల్లించవచ్చని పేర్కొన్నారు. ఈనెల 20 వరకు రూ. 100, 21వ తేదీ వరకు రూ. 200తో, 22వ తేదీ వరకు రూ.500 అపరాధ రుసుముతో ఫీజును చెల్లించవచ్చని వివరించారు. మరిన్ని వివరాలకు కళాశాలలో సంప్రదించాలని లేదా టీయూ వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

గన్నారంలో అనుమానాస్పదంగా సంచరించిన ముగ్గురు మహిళలు

ఇందల్వాయి, ఫిబ్రవరి 9 : మండలంలోని గన్నారంలో వాడి సమీపంలో శుక్రవారం మధ్యాహ్నం అనుమానాస్పదంగా కనిపించిన ముగ్గురు మహిళలను గ్రామస్తులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. వీరు బీహార్‌కు చెందిన వారని, వారి వద్ద వద్ద మత్తు గోలీలు ఉన్నట్లు తెలిపారు. విచారణ చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. జిల్లాలో చిన్నారులను కిడ్నాప్‌లు కలకలం సృష్టిస్తున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.

సాలూరాలో..

బోధన్ రూరల్, ఫిబ్రవరి 9: పిల్లలను ఎత్తుకెళ్లేందుకు వచ్చాడనే అనుమానంతో సాలూరా మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి స్థానికులు చితకబాదారు. అన్నం పెట్టాలంటూ ఓ వ్యక్తి ఓ ఇం టి వద్ద అడిగాడు. యజమానులు అన్నం పెట్టగా వెళ్లిపోయి తిరిగి అదే ఇంటి వద్దకు వచ్చాడు. అనుమానాస్పదంగా తీరుగుతుండగా గ్రామస్తులు పట్టుకొని విద్యుత్‌స్తంభానికి కట్టేసి దేహశుద్ధి చేశారు. రూరల్ పోలీసులు వచ్చి వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. రూరల్ ఎస్సై నాగ్‌నాథ్‌ను వివరణ కోరగా సదరు వ్యక్తి కోటగిరి మండలం నుంచి కూలి పనులకు వచ్చినట్లు తెలిసిందన్నారు. ఇంకా విచారణ జరుపుతున్నామని ఆయన వివరించారు.

పీవీ విగ్రహానికి క్షీరాభిషేకం

పీవీ విగ్రహానికి పూలమాలవేస్తున్న బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు

సుభాష్‌నగర్/ వినాయక్‌నగర్/ ఖిలీల్‌వాడి, ఫిబ్రవరి 9: బహుముఖ ప్రజ్ఞాశాలి, ఆర్థిక సంస్కర్త, భారత మాజీ ప్రధాని పీవీ నర్సింహరావుకు కేంద్ర ప్రభుత్వం భారత రత్న ప్రకటించడంపై బ్రాహ్మణ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా బోర్గాం చౌరస్తాలో ఉన్న పీవీ కాంస్య విగ్రహానికి తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ సంఘం -ఇందూరు, తెలంగాణ గాయత్రీ ధార్మిక వేదిక, అఖిల భారతీయ భగవద్గీత కేంద్ర ప్రచార మండలి ప్రతినిధులు శుక్రవారం క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సంక్షేమ సంఘం కార్యదర్శి రొట్టె సురేశ్, కోశాధికారి పుల్కల్ రమేశ్, సభ్యులు లక్ష్మీనారాయణ భరద్వాజ్, రమేశ్ కులకర్ణి, అరుణ, చంద్రశేఖర్‌శాస్త్రి పాల్గొన్నారు. పీవీ నర్సింహారావుకు భారతరత్న ప్రకటించడంపై జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసి, ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ పీవీని విస్మరించింది

వినాయక్‌నగర్, ఫిబ్రవరి 9 : మాజీ ప్రధాని, తెలంగాణ బిడ్డ పీవీ నర్సింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించడం హర్షణీయమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారి అన్నారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో శక్రవారం పీవీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పీవీ నర్సింహారావు ప్రధాని హోదాలో చనిపోతే ఆయన మృతదేహాన్ని కాంగ్రెస్ నాయకులు ఏఐసీసీ కార్యాలయానికి కూడా తీసుకెళ్లలేదని విమర్శించారు. ఆ పార్టీ ఆయనను విస్మరించిందన్నారు.

వర్సిటీ హాస్టల్ విద్యార్థినులకు అస్వస్థత

అంబులెన్స్‌లో దవాఖానకు వెళ్తున్న అస్వస్థతకు గురైన విద్యార్థినులు

డిచ్‌పల్లి, ఫిబ్రవరి 9 : టీయూ బాలికల వసతి గృహంలో ఉండే ముగ్గురు విద్యార్థినులు శుక్రవారం అస్వస్థతకు గురయ్యారు. హాస్టల్ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. పీజీ సెమిస్టర్ పరీక్షలకు విద్యార్థులు హాజరు కాగా.. ఓ విద్యార్థినికి ఫిట్స్ వచ్చింది. మరో విద్యార్థిని రాత్రి నుంచి ఆహారం తీసుకోకపోవడంతో కండ్లు తిరిగి కింద పడిపోయింది. గమనించిన సిబ్బంది వారిని డిచ్‌పల్లిలోని ప్రభుత్వ దవాఖానకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తుంగా.. కిడ్నీలో స్టోన్‌తో బాధపడుతున్న మరో విద్యార్థి కూడా దవాఖానకు వెళ్తానని చెప్పగా.. ముగ్గురిని దవాఖానకు తరలించి చికిత్స చేయించారు. అనంతరం వారి కుటుంబీకులకు సమాచారం ఇవ్వడంతో విద్యార్థులను ఇంటికి తీసుకెళ్లారు. అనారోగ్యం బారిన పడితే దవాఖానకు తీసుకెళ్లేందుకు కనీసం అంబులెన్స్ సౌకర్యం కూడా లేదని విద్యార్థులు ఆరోపించారు. టీయూలో హెల్త్ సెంటర్ ఉన్నా వైద్యులు, సిబ్బంది లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, సమస్యలు పరిష్కరించాలని విద్యార్థులు కోరారు.

సంక్షిప్తంగా..

■ భీమ్‌గల్, ఫిబ్రవరి 9: మండల కేంద్రంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కన్నె ప్రేమలతా సురేందర్, ఎంపీపీ మహేశ్‌తో కలిసి కెనరా బ్యాంకు జనరల్ మేనేజర్ చంద్రశేఖర్ శుక్రవారం నూతన బ్రాంచ్‌ను ప్రారంభించారు. ఏజీఎం శ్రీనివాస్, బ్రాంచ్ మేనేజర్ అరుణ్‌కుమార్, అసిస్టెంట్ మేనేజర్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

■ డిచ్‌పల్లి, ఫిబ్రవరి 9 : డిచ్‌పల్లి సొసైటీ వైస్‌చైర్మన్ కుమ్మరి చిన్న గంగారాం శుక్రవారం ఇన్‌చార్జి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. చైర్మన్ గజవాడ జైపాల్ తన పదవికి రాజీనామా చేయడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వైస్ చైర్మన్ ఇన్‌చార్జి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం డైరెక్టర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. చైర్మన్ ఎన్నిక నిర్వహించాలని సభ్యులు తీర్మానించారు.

■ జక్రాన్‌పల్లి/ ధర్పల్లి, ఫిబ్రవరి 9 : ప్రభుత్వం గ్యాస్ సిలిండర్‌ను సబ్సిడీపై ఇచ్చేందుకు గృహజ్యోతి పథకం సర్వే చేపడుతున్నది. ఇందులో భాగంగా ప్రజాపాలనలో దరఖాస్తు చేస్తుకున్న వారి ఇండ్ల వద్దకు అధికారులు శుక్రవారం వచ్చి సర్వే చేపట్టారు. జక్రాన్‌పల్లి మండలం తొర్లికొండలో సర్వే సర్వే చేసినట్లు ఎంపీడీవో బ్రహ్మానందం తెలిపారు. ధర్పల్లి మండలంలో గృహలక్ష్మి లబ్ధిదారుల వివరాలను తప్పులులేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నట్లు ఎంపీడీవో లక్ష్మణ్ తెలిపారు.

■ ముప్కాల్, ఫిబ్రవరి 9: రాష్ట్ర అర్థ గణాంక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కొత్తపల్లి గ్రామంలో పసుపు పంట కోత ప్రయోగం చేపట్టారు. రాష్ట్ర అర్థ గణాంక శాఖ జాయింట్ డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి డి.బాబురావు, ఉప గణాంక అధికారి గంగాధర్, ఏఎస్‌వో నరేశ్ పాల్గొన్నారు.

■ బోధన్, ఫిబ్రవరి 9: పల్స్‌పోలియో, నులిపురుగుల నివారణ మాత్రలను అర్హులందరికీ వేయాలని జిల్లా వైద్యాధికారి సుదర్శనం సూచించారు. శుక్రవారం బోధన్ పట్టణం శక్కర్‌నగర్‌లోని బస్తీ దవాఖానాలో హాస్పిటల్ మేనేజ్‌మెంట్ ఇన్‌ఫర్మేషన్ సిస్టం ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియపై ఆరోగ్య కార్యకర్తలు, డాటా ఎంట్రీ ఆపరేటర్లకు అవగాహన కల్పించారు. బోధన్ డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ విద్య, సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

■ ధర్పల్లి, ఫిబ్రవరి 9 : మద్యానికి బానిసై ఒకరు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో శుక్రవారం చోటు చేసుకున్నది ఎస్సై వంశీకృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మైలారం గ్రామానికి చెందిన అల్లూరి పెద్ద గంగారాం (62) రోజూ మద్యం తాగి భార్యతో గొడవపడేవాడని, తాగిన మైకంలో పలుమార్లు ఆత్మహత్యకు సైతం యత్నించినట్లు తెలిపారు. గురువారం రాత్రి మద్యం తాగి కుటుంబీకులతో గొడవపడ్డాడు. అనంతరం నిద్రించేందుకు గదిలోకి వెళ్లాడు. కుటుంబీకులు గదిలోకి చూడగా ఉదయం 5 గంటలకు సీలింగ్ కొక్కానికి తాడుతో ఉరేసుకొని కనిపించినట్లు పేర్కొన్నారు. మృతుడి భార్య సావిత్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

■ మోస్రా (చందూర్), ఫిబ్రవరి 9 : మోస్రా మండలకేంద్రంతోపాటు గోపూర్‌లో డ్రోన్ ద్వారా మందుల పిచికారీపై రైతులకు ఏఈవో ప్రశాంత్ శుక్రవారం అవగాహన కల్పించారు. తక్కువ ఖర్చు, తక్కువ సమయంలో డ్రోన్ ద్వారా పిచికారీ చేయవచ్చని వివరించారు.

■ చందూర్, ఫిబ్రవరి 9 : మండలకేంద్రంలోని అల్లమాప్రభు ఆలయ ఉత్సవాలు కొనసాగుతున్నాయి. భక్తులు ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి తరలివచ్చి పూజలు చేశారు. నాయకులు, భక్తులు ఆలయంలో ప్రత్యేకపూజలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. శుక్రవారం అర్ధరాత్రి అగ్ని గుండాల కార్యక్రమం నిర్వహించనున్నారు. నేడు (శనివారం) జాతర, కుస్తీపోటీలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

■ వినాయక్‌నగర్, ఫిబ్రవరి 9 : నగరంలోని రైల్వేస్టేషన్ రోడ్డులో ఉన్న ఓ మొబైల్ షాపులో శుక్రవారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం సంభవించింది. తెల్లవారుజామున మొబైల్ షాపులో నుంచి పొగలు రావడాన్ని గమనించిన స్థానికులు యజమానికి సమాచారం అందించారు. ఆయనవచ్చి షాపు తెరిచే సరికి సెల్‌ఫోన్లు, కంప్యూటర్, సీసీ కెమెరాలు కాలిపోయాయి. తనకు లక్షల్లో ఆస్తినష్టం జరిగిందని యజమాని వాపోయాడు.

■ సారంగాపూర్, ఫిబ్రవరి 9 : మండలంలోని ముబారక్‌నగర్ పాఠశాలల సముదాయ పరిధిలోని తెలుగు ఉపాధ్యాయులందరూ కలిసి రచించిన పద్య సంకల్పం 'తెలుగువీర శతకం' పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని కవి కాసర్ల నరేశ్‌రావు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఎంఈవో రామారావు ముఖ్యఅతిథిగా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడారూ.

■ ఖలీల్‌వాడి, ఫిబ్రవరి 9 : సేవాలాల్ మహరాజ్ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలని ఏఐబీఎస్ఎస్ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ఇందల్‌నాయక్ కోరారు. 15 కోట్ల గిరిజనుల ఆరాధ్యదైవం జయంతి ఫిబ్రవరి 15న సెలవు దినంగా ప్రకటించాలని కోరారు.

■ కంఠేశ్వర్, ఫిబ్రవరి 9 : హన్మకొండ జిల్లా ధర్మసాగర్‌లో ఈనెల 10, 11 తేదీల్లో జరగనున్న 9వ రాష్ట్ర జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలకు జిల్లా జట్టు బయల్దేరినట్లు సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మార్కంటి గంగామోహన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

■ డిచ్‌పల్లి, ఫిబ్రవరి 9 : టీయూలో ఈ నెల 17 నుంచి నిర్వహించే మొదటి సంవత్సర సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేయాలని ఏబీవీపీ నాయకులు రిజిస్ట్రార్ యాదిగిరికి శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు.

■ ధర్పల్లి, ఫిబ్రవరి 9 : అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ధర్పల్లి ఎస్సై వంశీకృష్ణారెడ్డి సూచించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.

■ ఇందల్వాయి, ఫిబ్రవరి 9 : మండలకేంద్రంతో పాటు గన్నారం, ఎల్లారెడ్డిపల్లి, అన్సాన్‌పల్లి, సిర్నాపల్లి, నల్లవెల్లి, మల్లాపూర్, లోలంలో గ్రామదేవతలకు శుక్రవారం జలాభిషేకం చేశారు. ప్రతి ఏడాది మాఘ అమావాస్య రోజు డప్పు వాయిద్యాల నడుమ ఆలయాలకు వెళ్లి జలాభిషేకం చేస్తామని గ్రామస్తులు తెలిపారు.

■ బాల్కొండ, ఫిబ్రవరి 9: మండల కేంద్రానికి చెందిన షేక్ సలీం మొబైల్‌ను గతనెల 14న వన్నెల్(బి) చౌరస్తా వద్ద పోగొట్టుకోగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి శుక్రవారం బాధితుడికి అందించినట్లు ఎస్సై గోపి తెలిపారు.

■ బోధన్ రూరల్, ఫిబ్రవరి 9: బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విదానాలను నిరసిస్తూ ఈనెల16న జరిగే గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకుడు బి.మల్లేశ్ కోరారు. శుక్రవారం ఊట్‌పల్లిలో భవన నిర్మాణ కార్మికులతో మాట్లాడారు.

■ శక్కర్‌నగర్, ఫిబ్రవరి 9: వేర్వేరు సమయాల్లో రెండేళ్ల క్రితం సీజ్ చేసిన పీడీఎస్ బియ్యానికి బోధన్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఈనెల 10న వేలం నిర్వహిస్తామని బోధన్ తహసీల్దార్ వెల్లడించారు.

■ శక్కర్‌నగర్, ఫిబ్రవరి 9: లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ రాయల్ ఆధ్వర్యంలో శుక్రవారం బోధన్ పట్టణంలోని కొత్త బస్టాండ్‌లో అన్నదానం చేశారు.

■ రెంజల్, ఫిబ్రవరి 9: మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం లయన్స్ క్లబ్ బోధన్ సేవ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గోరుముద్ద కార్యక్రమాన్ని ఎంపీడీవో శంకర్ ప్రారంభించారు. వృధాగా పోతున్న నీరు.

■ రెంజల్, ఫిబ్రవరి 9: ఈనెల 20న ప్రారంభించనున్న నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని మండల వైద్యాధికారి వినయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు.

■బాల్కొండ, ఫిబ్రవరి 9: ఇటుక బట్టీల వద్ద బాలకార్మికులను పెట్టుకుంటే చర్యలు తప్పవని ఎస్సై గోపి హెచ్చరించారు. మండలంలోని ఇటుక బట్టీలను ఆయన తనిఖీ చేశారు.

■ నవీపేట, ఫిబ్రవరి 9: రెంజల్ మండలం నుంచి నవీపేట మండలానికి ఇసుకను తరలిస్తున్న టిప్పర్‌కు రూ.10 వేల జరిమానా విధించినట్లు తహసీల్దార్ ధన్వాల్ శుక్రవారం తెలతిపారు.

■ మోపాల్ (ఖలీల్‌వాడి), ఫిబ్రవరి 9 : మోపాల్ మండలంలోని కంజర, కులాస్‌పూర్ గ్రామాల్లో అక్రమంగా దాచి ఉంచిన బియ్యాన్ని సివిల్ సప్లయిస్ అధికారులు, మోపాల్ పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. ప్రజాపంపిణీ బియ్యాన్ని కొనుగోలు చేసి నిల్వ ఉంచారన్న సమాచారం మేరకు దాడి చేసి, కంజరలో 18.48 క్వింటాళ్లు, కులాస్‌పూర్‌లో 11.13 కింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితులను అదుపులోకి తీసుకొని, బియ్యాన్ని చౌకధరల దుకాణాల డీలర్లకు అప్పగించినట్లు పేర్కొన్నారు.

■ ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి9: ఆర్మూర్ పట్టణంలోని జిరాయత్ నగర్, రంగచారి నగర్, వడ్డెర కాలనీల్లో మున్సిపల్ సిబ్బంది శుక్రవారం బ్లీచింగ్‌పౌడర్ చల్లారు. దోమల బెడద ఎక్కువైందని బీఆర్ఎస్ కౌన్సిలర్ ఖాందేశ్ సంగీతకు కాలనీవాసులు తెలపగా ఆమె స్పందించి పలు వార్డుల్లో మున్సిపల్ సిబ్బందితో బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించారు.

■ ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి9: జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని ఆర్మూర్ ఆర్టీసీ బస్ డిపోలో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై ఎంవీఐ వెంకటస్వామి అవగాహన కల్పించారు. పలువురు డ్రైవర్లను సన్మానించారు.

బాలల హక్కులపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ జోత్స్న

ఇందల్వాయి, ఫిబ్రవరి 9 : మండలంలోని గన్నారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలల సంరక్షణ, హక్కులపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ జోత్స్న హాజరై పలు అంశాలపై అవగాహన కల్పించారు. చట్టాలు, లైంగిక వేధింపులు, గుడ్ టచ్- బ్యాడ్ టచ్, ఆరోగ్యం, పరిశుభ్రతపై వివరించారు. కార్యక్రమంలో కౌన్సెలర్ జమ్రూ, హెచ్ఎం గాయత్రి, అంగన్‌వాడీ ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శోభ, ఏఎన్ఎం శారద, టీచర్లు విజయలక్ష్మి, లక్ష్మి, గంగామణి పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం

సిరికొండ, ఫిబ్రవరి 9 : మండలంలోని పెద్దవాల్గోట్ గ్రామశివారులో సర్పంచ్ తండాలో వెలిసిన త్రీహిల్స్ అన్నపూర్ణేశ్వరీ మాత జాతర రెండు రోజుల పాటు ఘనంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితుల ఆధ్వర్యంలో హోమం నిర్వహించారు. భక్తులు అమ్మవారికి ముడుపులు కట్టారు. సాయంత్రం రథోత్సవం వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

రూ.42 వేలు పలికిన లడ్డూ

వేల్పూర్, ఫిబ్రవరి 9 : మండలంలోని రామన్నపేట్ అయ్యల గుట్టపై జాతర ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారి స్వామివారి లడ్డూ ప్రసాదానికి గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వేలం నిర్వహించారు. చివరకు గ్రామానికి చెందిన రైతు గుమ్ముల కిషన్ రూ.42,000కు లడ్డూను దక్కించుకున్నారు. వీడీసీ సభ్యులు కిషన్‌ను సన్మానించి లడ్డూను అందజేశారు. వేల్పూర్ సమీపంలోని అయ్యల ఆలయం వద్ద జాతర నిర్వహించారు.

త్వరలో ఎకో టూరిజం పనులు

నందిపేట్, ఫిబ్రవరి 9 : ఇకో టూరిజం అభివృద్ధిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన డొంకేశ్వర్, ఉమ్మెడ, నడ్కుడ, గాదేపల్లి గ్రామ శివారుల్లోని ఐదెకరాల స్థలాన్ని శుక్రవారం అటవీ అధికారులు పరిశీలించారు. బోటింగ్, రిసార్ట్, బర్డ్ వాచింగ్ పాయింట్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. త్వరలో పనులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. డీఎఫ్‌వో రంజిత్‌నాయక్, జిల్లా అటవీ అధికారి వికాస్‌మీనా, అటవీ క్షేత్రాధికారులు శ్రీనివాస్, లక్ష్మణ్, సుధాకర్, పోశెట్టి, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పారిశుద్ధ్య వారోత్సవాలు

ఇందల్వాయి/ చందూర్/ నందిపేట్/మోర్తాడ్, ఫిబ్రవరి 9: జిల్లావ్యాప్తంగా పారిశుద్ధ్య వారోత్సవాలు కొనసాగుతున్నాయి. ఇందల్వాయి మండలం గంగారాం తండాలో పారిశుద్ధ్య పనులను మండల పరిషత్ అధికారి రాములునాయక్ శుక్రవారం పరిశీలించారు. చందూర్ మండలంలోని లక్ష్మాపూర్‌లో సర్పంచ్ బొడ్డోళ్ల సత్యనారాయణ, ప్రత్యేకాధికారిణి, తహసీల్దార్ శాంత.. పంచాయతీ కార్మికులతో పారిశుద్ధ్య పనులు చేయించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. బజార్‌కొత్తూర్ గ్రామంలో శుక్రవారం జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు పారిశుధ్య వారోత్సవాల్లో పాల్గొన్నారు. గ్రామంలోని మురికికాలువలో పేరుకుపోయిన చెత్తను తొలగించారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ హుస్సేన్, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. గ్రామాలు ఎప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని బాల్కొండ నియోజకవర్గ నోడల్ అధికారి, జడ్పీ సీఈవో గోవింద్ గ్రామ అధికారులకు సూచించారు. మోర్తాడ్ మండలం దొన్కల్ గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను ఆయన పరిశీలిలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



పీఆర్టీయూ ఆవిర్భా దినోత్సవం సందర్భంగా దూపల్లి పీజీ హెచ్ఎం గణేశ్‌రావు కులకర్ణి శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ యాదిరెడ్డి చేతుల మీదుగా సన్మానం అందుకున్నారు. - రెంజల్, ఫిబ్రవరి 9

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Armoor Branch, Dist. Nizamabad agreed to accord Loan to **Borrower:** Mohammed Arshad Hussainn S/o Shaik Mahmood, Occ:Business, R/o H.No.1-5-9/1, Zirayath Nagar, Armoor Town of Nizamabad (Dist) on mortgage of the schedule referred plot property of Shaik Asha Parveen W/o Mohammed Arshad Hussain. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice

SCHEDULE OF THE PROPERTY

All that the Tin Shed Roofed House bearing Municipal Door No.1-5-9/3 (Assessment No.1126010923) admeasuring total site area 667.50 Sq.fts or 74.16 Sq. Yds or 62.01 Sq.Mtrs and Tin shed roofed Built up area 100.00 Sq.fts situated at Armoor town and Mandal, Municipality Armoor Nizamabad District, under the jurisdiction of Regn.Sub Dist Armoor and Regn.Dist Nizamabad (Subject matter to the Regd.Sale Deed Doct No.4302/2023 Dt.06.07.2023 SRO Armoor)

Bounded as below:North: House of Shaik Ahmad,South: House of Shaik Hussain,East: 40-0" wide road,West: House of Shaik Sabeer

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad.Cell:98480 94409.

ప్లాస్టిక్‌తో క్యాన్సర్ ముప్పు

ముప్కాల్, ఫిబ్రవరి 9: ప్లాస్టిక్ వస్తువులను వినియోగిస్తే క్యాన్సర్ బారిన పడే ప్రమాద ముందని ముప్కాల్ గ్రామ ప్రత్యేకాధికారి వి.జగన్నాథచారి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో అధికారులు, లయన్స్‌క్లబ్ సంయుక్తంగా ప్లాస్టిక్ వినియోగంతో కలిగే అనర్థాలను ప్రజలకు వివరించారు. ఎంపీపీ సామ పద్మా వెంకట్ రెడ్డి, ఎంపీడీవో దామోధర్, తహసీల్దార్ వనజ రాణీ, ఎస్సై భాస్కరాచారి, డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్, హెచ్ఎం గంగారాం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చక్రేశ్వరాలయ జన్మదినోత్సవాలు

బోధన్‌లోని చక్రేశ్వర శివ మందిరం వద్ద రుద్రహోమం..

బోధన్, ఫిబ్రవరి 9: బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివ మందిరం 65వ జన్మదినోత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భక్తులు విధ పూజలు నిర్వహించారు. శివాలయం కమిటీ చైర్మన్ బీర్కూర్ శంకర్ (బుజ్జి), ధర్మకర్తలు అంగటి లక్ష్మణ్ పటేల్, నందాల శ్యామ్ దంపతులు, మరో ధర్మకర్త ఈరాపురం పోశెట్టి రుద్ర హోమం చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. చక్రేశ్వరుడు వైవిధ్యమైన అలంకరణలతో భక్తులకు దర్శనమిచ్చాడు.

వేంకటేశ్వరస్వామి కల్యాణం

శక్కర్‌నగర్, ఫిబ్రవరి 9: బోధన్ పట్టణం వెంకటేశ్వర కాలనీలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రవణ నక్షత్రం సందర్భంగా స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు. కార్యక్రమాలను ఆలయ కమిటీ ప్రతినిధులు పర్యవేక్షించారు.

కమ్మర్‌పల్లి మండలంలోని 44 మంది లబ్ధిదారుల